తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, అక్టోబర్ 26, 2025 | సంపుటి-1 సంచిక-313 పేజీలు-10

The Largest Readers Local Digital Daily

## పోలీసు అధికారులకు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

- ఉత్తమ వ్యాసాలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక
- సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్



5



## విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పోచారంలో రూ. 60 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన

2




# అవినీతి అధికారిపై ఏసీబీ నజర్!?

(రేపటి సంచికలో మోనార్క్ అధికారిపై మరో కథనం)

## ఎక్సైజ్ శాఖలో గుబులు

- అవినీతి అధికారిపై కూపీలాగుతున్నట్లు సమాచారం
- ఎక్సైజ్ మంత్రి, కమిషనర్ దృష్టికి మోనార్క్ వ్యవహారం
- సిరి కథనాలతో ఎక్సైజ్ శాఖలో ప్రకంపనలు
- హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

3

ఎక్సైజ్ శాఖలో మోనార్క్‌గా వ్యవహరిస్తూ.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు నజర్ పెట్టినట్లు తెలుస్తోంది.. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో ఎక్సైజ్ శాఖలో అక్రమార్కులకు అండగా నిలుస్తున్న సదరు అధికారిపై సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు మోనార్క్ అధికారి కూడబెట్టిన అక్రమ ఆస్తులు, అవినీతి చర్యలపై కూపీ లాగుతున్నట్లు తెలిసింది. అవినీతి అధికారిపై వరుస కథనాలు ప్రచురితం కావడంతో ఆ శాఖలో ఒక్కసారిగా అలజడి ప్రారంభ మైంది.. మోనార్క్ అధికారిపై వస్తున్న కథనాల క్లిప్పింగులను ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయా నికి, మంత్రి పేషీకి వెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే సదరు అధికారి అవినీతి భాగోతం జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి కూడా పలువురు తీసుకెళ్ళినట్లు తెలిసింది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



8

## మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం

- ఇటీవల మృతి చెందిన పలు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం
- నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి తోడుంటా
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



5

## వైద్యంకు మూలం ఆయుర్వేదం

నాయి బ్రాహ్మణ సేవా సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- సీనియర్ జడ్జ్ బి.సౌజన్య

## సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం

- ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి
- సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం
- దేశం ముందు..తర్వాతే ఏదైనా : మెదక్ ఎంపీ రఘునందన్ రావు




7

# అదుపు తప్పిన బైక్

- బావిలో పడి వ్యక్తి మృతి







**నారాయణఖేడ్ అక్టోబర్ 25 (సిరి న్యూస్)** : మనూరు మండలం మాయికోడ్ గ్రామానికి చెందిన గొల్ల దత్తు (35) హైదరాబాద్ పని నిమిత్తం తెల్లవారుజామున వెళ్తుండగా మనూర్ శివారులో మొన్న కురిసిన భారీ వర్షానికి రోడ్డు గుంతల మయంగా మారి ఉండడంతో బైకు స్కిడ్ అయి ప్రమాదవశత్తు రోడ్డు పక్కనే బావిలో పడి మృతి చెందాడు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చాలని ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోలేదని కోపోద్రిక్తులైన ప్రజలు మృతుడు దత్తు, శవాన్ని రోడ్డుపై పెట్టి పెద్ద ఎత్తున ఆందోళకు దిగారు. ఈ సంఘటనకు సమీపంలోని మనూర్ మండల కేంద్రం కావడంతో మైకోడ్, రాణాపూర్, తుమ్మూరు, మొగ్దుంపూర్, బోరంచ, దన్నారం, రాయిపల్లి, దుదిగొండ, గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ఈ రోడ్డు మార్గాన్ని ప్రయాణం చేయవలసి వస్తుంది. ప్రముఖ బోరంచ నల్లపోచమ్మ దేవస్థానం ఉండడంతో వేలాదిమంది భక్తులు ఈ రోడ్డు మార్గాన్ని ప్రయాణిస్తుంటారు. ఈ బావి వద్దనే మొన్న కురిసిన భారీ వర్షానికి కల్వర్టు కొట్టుక పోవడంతో అక్కడ రోడ్డు కోసకపోగా గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు భయం తున్నారు. పక్కనే రోడ్డుకు ఆనుకొని భావి ఉండడంతో భయం భయంతో అరిచేతులో ప్రాణాలు పెట్టుకుని వాహనదారులు ప్రయాణం చేస్తున్నారు.ఈ ప్రమాదకరమైన భావిని పూడ్చాలని అనేకమార్లు పాలు గ్రామాల ప్రజలు అధికారులను విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదు.. అధికారుల నిర్లక్ష్యంతోనే ఇప్పుడు దత్తు, బావిలో పడి మృతి చెందాడని పలు గ్రామస్తులు మండిపడుతు న్నారు. దత్తు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే బావిని పూడ్చాలని, రోడు పనులను ప్రారంభించాలని, బావిని పూడ్చితే నష్టపోయే రైతును ప్రభుత్వమే ఉచితంగా బోరు వేసి మోటర్ బిగించాలని డిమాండ్ చేశారు.గత 20 సంవత్సరాల క్రితం సిసి రోడ్ వేశారు. ఇప్ప టివరకు రోడ్డు వెయ్యలేదని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగిన, పత్రికలలో కథనాలు రాసిన అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే పట్టించుకుంటారో నని గ్రామస్తులు ఆవేదన చెందారు.మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మైకోడ్ గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా బావిని పూడ్చి రోడ్డును నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతు న్నారు.

# మహా నరసింహా హోమం

- గర్భాలయ యంత్ర స్థాపన పూజలో మంత్రి దామోదర రాజ నరసింహ




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్)** : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కంది మండలం లో హరే కృష్ణ మూవ్మెంట్ అద్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మాణం లో భాగంగా నిర్వహించిన మహా నరసింహా హోమము, గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో శ్రీ శ్రీ రాధా కృష్ణ విగ్రహాలను ప్రతిష్టించి సనాతన ధర్మ మహోన్నత సంస్కృతిక వారసత్వాన్ని, విలువలను ప్రాచుర్యంలోకి తేవటానికి అద్భుత అధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆద్వర్యం లో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను జెండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహా,టిజిఐసిసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలసి ప్రారంభించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు. ఆధునిక వంట గదులను, స్నాక్స్, ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్, కటింగ్ మెషిన్ లను పరిశీలించారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పోచారంలో రూ. 60 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన





**పటాన్ చెరు అక్టోబర్ 25, (సిరి న్యూస్)** : తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సాయి దర్శన్ కాలనీలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని మహదేవుని పురం కాలనీలో యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడీలు, పార్కులు వీధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు మధుసూదన్ రెడ్డి, అజయ్ రెడ్డి, ముత్తంగి పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు బిక్షపతి, రామచందర్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, బండి శంకర్, అంతి రెడ్డి, జంగారెడ్డి, నారాయణరెడ్డి, నర్సింలు, శివా రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, కాలనీల అధ్యక్షులు శంకర్ గౌడ్, వెంకట్రావు, సోమశేఖర్, రాజేందర్ సింగ్, హరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

- కేజీ వెండి, తులం బంగారం లక్ష రూపాయల నగదు అపహరణ



**అమీన్ పూర్, అక్టోబర్ 25 (సిరిన్యూస్)** : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్గూడ గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రాత్రి సుమారు రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆలయ తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డ దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకుడు శేషు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంజనేయస్వామికి అలంకరించిన కిలో వెండి కిరీటం, తులం బంగారం, అలాగే హుండీలో ఉన్న సుమారు లక్ష రూపాయల నగదు దొంగలు అపహరించినట్లు మీడియాతో తెలిపారు, సమాచారం అందుకున్న అమీన్పూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆలయంలో జరిగిన ఈ దొంగతనంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని స్థానికులు ఆలయానికి వచ్చే భక్తులు కోరుతున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఆకస్మిక తనిఖీ



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్)**: సంగారెడ్డి పట్టణంలో ప్రజల పిర్యాదు మేరకు మున్సిపల్ కమీషనర్ ఆద్వర్యంలో రెస్టారెంట్, హోటల్ లో తనిఖీ లు నిర్వహించడం జరిగినది. ఇట్టి తనిఖీలో షైన్ బావర్చి, పోతిరెడ్డిపల్లి కింగ్స్, ఎంఆర్పిబి కర్రీ పాయిం ట్, కింగ్స్ దాబా 2, అరేబియన్ మండి హోటల్ లో నాణ్యత పాటించకుండా చెడిపోయిన, కుళ్ళిపోయిన చికెన్ నీ గుర్తించి వారికి రూ. 40వేలు జరిమానా విధించడం జరిగినది. ప్రతి హోటల్ పరిశుభ్ర వాతావరణం భోజనం తయారు చేయాలనీ అదేశించడం జరిగింది. ఎవరైనా కుళ్ళిన పదార్థాలు పడేయకుండా నిల్వ ఉంచి మరల వాడినట్లయితే వారికి భారీ జరిమానా విధించడం, షాప్స్ ముసి వేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగినది..

# వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ

**అందోల్ అక్టోబర్ 25 (సిరిన్యూస్)** : జోగిపేట రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని ఏడీఏ రమాదేవి తెలిపారు. ఈ పరికరాలు అవసరమైన రైతులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై పరికరాలు అందిస్తామన్నారు. బ్యాటరీ స్ప్రేయార్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవెటర్లు, సీడ్ కం పెర్టిలేజర్, డ్రిల్లు, కేజీవిల్, పవర్ విడర్లు , బ్రష్ కట్టు, పవర్ టిల్లర్లు, పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. దరఖాస్తు ఫారం ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ట్రాక్టర్ పరికరాలకు ఆర్ సి జిరాక్స్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సాయిల్ హెల్త్ కార్డు తప్పనిసరిగా చేతపరిచి అందోల్, చౌటకూర్, పుల్కల్, హత్నూర, మండలాలకు సంబంధించిన క్లస్టర్ ఏ ఈ ఓ లకు దరఖాస్తులు చేసుకోవాలని ఏడిఏ రమాదేవి మండల వ్యవసాయ అధికారి హరి తెలియజేశారు.




# అవినీతి అధికారిపై ఏసీబీ నజర్!?

## ఎక్సైజ్ శాఖలో గుబులు

## (రేపటి సంచికలో మోనార్క్ అధికారిపై మరో కథనం)

- అవినీతి అధికారిపై కూపీలాగుతున్నట్లు సమాచారం
- ఎక్సైజ్ మంత్రి, కమిషనర్ దృష్టికి మోనార్క్ వ్యవహారం
- సిరి కథనాలతో ఎక్సైజ్ శాఖలో ప్రకంపనలు
- హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న సీఐ స్థాయి అధికారి అవినీతి భాగోతంపై జిల్లా వ్యాప్తంగా చర్చ నీయాంశంగా మారింది. సిరి దినపత్రికలో అతనిపై వరుస కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో సర్వత్రా చర్చ నీయాంశంగా మారింది. అధికారి బాధితులు ఒక్కొక్కరు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఇటీవలిగా జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు చేపట్టారు. తాజాగా చెక్‌పోస్టులపై దాడి చేసి అవినీతి సొమ్మును రికవరీ చేశారు. అంతేగాకుండా జిల్లాలో అవినీతి అధికారుల భరతం పట్టడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే సిరి పత్రికలో ఎక్సైజ్ అధికారిపై వరుస కథనాలు రావడంతో ఏసీబీ అధికారులు సదరు అధికారిపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇటీవల ఆ అధికారిపై జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు బాధితులు ఫిర్యాదు చేసిన విషయంలో సైతం ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

**ఎక్సైజ్ శాఖలో మోనార్క్‌గా వ్యవహరిస్తూ.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు నజర్ పెట్టినట్లు తెలుస్తోంది.. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖలో అక్రమార్కులకు అండగా నిలుస్తున్న సదరు అధికారిపై సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురిత మైన నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు మోనార్క్ అధికారి కూడబెట్టిన అక్రమ ఆస్తులు, అవినీతి చర్యలపై కూపీ లాగుతున్నట్లు తెలిసింది. అవినీతి అధికారిపై వరుస కథనాలు ప్రచురితం కావడంతో ఆ శాఖలో ఒక్కసారిగా అలజడి ప్రారంభ మైంది.. మోనార్క్ అధికారిపై వస్తున్న కథనాల క్లిప్పింగులను ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయా నికి, మంత్రి పేషీకి వెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే సదరు అధికారి అవినీతి భాగోతం జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి కూడా పలువురు తీసుకెళ్ళినట్లు తెలిసింది.**

### జిల్లాలో చర్చనీయాంశంగా కథనాలు...

ఎక్సైజ్ శాఖలో ఆందోల్ నియోజకవర్గంలో పని చేస్తున్న అధికారి వ్యవహారంపై సిరి పత్రికలో కథనాలు ప్రచురితం కావడంతో ఒక్కసారిగా జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న అధికారుల్లో అలజడి మొదలైంది. మరోవైపు మోనార్క్ అధికారిపై కథనాలు రావడంతో బాధితులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మోనార్క్ అధికారి వల్ల ఇబ్బందులు పడ్డ బాధితులు ఇటీవల ఆ శాఖ జిల్లా డీసీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఉన్నతాధి కారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ఆ శాఖ పనితీరుకు నిదర్శనంగా మారిందని విమర్శిస్తున్నారు. కానీ సిరి పత్రికలో మోనార్క్ అధికారి వ్యవహారం బట్టబయలు చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రి పేషీ, కమిషనర్ దృష్టికి...

ఆందోల్ నియోజకవర్గంలో సర్కిల్ అధికారి వ్యవహారంపై సిరి పత్రికలో ప్రచురితం కావడంతో ఆ క్లిప్పింగులు ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయానికి, ఎక్సైజ్ శాఖ మంత్రి పేషీకి చేరినట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర కమిషనర్ కార్యాలయం సైతం సదరు అధికారి తీరుపై విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది. అవినీతి అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు ఎందుకు పట్టిం చుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు పారదర్శకంగా పనిచేయాల్సి ఉండగా మోనార్క్ లాగా వ్యవహరిస్తూ బాధితులను వేధింపులకు గురిచేస్తూ అక్రమార్కులకు మద్దతు పలుకుతున్నారనే ఆరోపణలు బయటపడుతుండడంతో ఎక్సైజ్ శాఖ అభాసుపాలవుతోంది.

### సమాచారం అందించండి..

ఆందోల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖలో మోనార్క్ అధికారి అవినీతి, అక్రమాలపై పాఠకులకు సమాచారం అందించాలని సిరి దినపత్రిక కోరుతోంది. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయి. సమాచారాన్ని 9989778881 నంబరుకు అందించాలని కోరుతున్నాం.





## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి



- రాంరెడ్డి బావి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు

**గుమ్మడిదల, అక్టోబర్ 25 (సిరి న్యూస్):** రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవలసిన అవసరం లేదని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు అన్నారు. శనివారం గుమ్మడిదల మండల పరిధిలోని రాంరెడ్డి బావి గ్రామంలో  ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు ఈ రైతు కూడా ధైర్యపడ వలసిన అవసరం లేదని తెలిపారు. రైతులను అధైర్యపరిచే విధంగా ఎవరు ఎన్ని కుంటి సాకులు చెప్పినా భయపడవద్దన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రా లను రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరను పొందాలని అన్నారు. రైతుల నుండి ధాన్యం ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం సీజన్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రతి ఒక్క రైతు తీసుకువచ్చి దాన్యమును కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, దయాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జైశంకర్ గౌడ్, పడమటి మహిపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సహకార సంఘం సెక్రటరీ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐడీయాథాన్ ఫైనల్స్‌లో పాల్గొంటున్న గీతం జట్లు



**పటాన్ చెరు అక్టోబర్ 25, (సిరి న్యూస్):** హైదరాబాదులోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీహెచ్)లో నిర్వహిస్తున్న యూత్ స్పీక్: ఐడియాథాన్ 2025 ఫైనల్స్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదుకు చెందిన 13 జట్లు పాల్గొంటున్నాయి. ఏఐఈఎస్ఈసీ (ఆచరణాత్మక అనుభవాల ద్వారా యువత తమ నాయకత్వ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒక ప్రపంచ వేదిక) సహకారం తో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం, జీఎలక్ట్రా ప్రాథమిక ఎంపికను విజయవంతంగా పూర్తి చేశాయి. యువ ఆవిష్కర్తలకు ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్డీజీస్) పరిష్కరించే కార్యాచరణ పరిష్కారాలను ప్రతిపాదించడానికి దీనిని సంకల్పించారు. ఐఐటీహెచ్ లో జరిగే ఫైనల్స్ లో హ్యాకథాన్, నిపుణుల కార్యశాల, ప్యానెల్ చర్చలు, విలువైన నెట్ వర్కింగ్ అవకాశాలు ఉంటాయి. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన అనుభవాన్ని పొందడానికి, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందేందుకు ఇది తోడ్పడనుంది. గీతంలో జరిగిన ప్రాథమిక రౌండ్ పోటీలలో పలు విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, స్థిరమైన అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రదర్శించారు.



## మృతిడి కుటుంబానికి పరామర్శ



- అంతిమ సంస్కారాలకు ఆర్థిక సాయం అందించిన యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్

**అందోల్ అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** అందోల్ మండల్ నేరేడు గుంట గ్రామంలో గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న గడ్డం కృష్ణ హఠాత్తుగా ఈరోజు మరణించాడు అది తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్ వారి కుటుంబానికి పరామర్శించి అంతిమ యాత్రలు పాల్గొని, వారికి ఆర్థిక సాయం అందజేశాడు. మీ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా ఒక ఇంటికి పెద్ద కొడుకులా మిమ్మల్ని మీ కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసా ఇచ్చాడు.

## అక్షయపాత్ర కృషి ప్రశంసనీయం

- మంత్రి దామోదర్ రాజనర్సింహా





**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కంది మండ లంలో హరే కృష్ణ మూవ్మెంట్ అద్వ ర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మా ణంలో భాగంగా నిర్వహించిన మహా నరసింహా హోమము, గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమము లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో శ్రీ శ్రీ రాధా కృష్ణ విగ్రహాలను ప్రతిష్టించి సనాతన ధర్మ మహోన్నత సంస్కృతిక వారసత్వాన్ని, విలువలను ప్రాచుర్యంలోకి తేవటానికి అద్భుత అధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆద్వర్యం లో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను జెండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహా, టిజిఐసిసి ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు. ఆధునిక వంట గదులను, స్నాక్స్, ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్, కటింగ్ మెషిన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్లతో నరకం



**జహీరాబాద్. అక్టోబార్ (సిరి న్యూస్) :** గుంతలు పడ్డ రోడ్లతో ప్రయాణికులకు నరకం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం.. న్యాల్ కల్ మండలం గంగ్వార్ టూ అల్లాదుర్గ్ రోడ్డును పరిశీలించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు అంతర్ రాష్ట్ర కర్ణాటక, తెలంగాణా ను కలిపే రోడ్డు,అంతర్ జిల్లాలను కలిపే రోడ్డు మరియు ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చ్ కు వెళ్లే రోడ్డు,నిమ్జ్ ను కలిపే రోడ్డు.అతి ముఖ్యమైన రహదారి గంగ్వార్ టు అల్లాదుర్గ్ రోడ్డు ముఖ్యులు ప్రయాణించే ఈ రహదారి నిత్యం రద్దీగా ఉండే రోడ్డు.ఈ రోడ్డు పరిస్థితి చూస్తే చాలా ఘోరంగా గుంతల మయంగా తయారైంది.ఈ రోడ్డుపై ప్రయాణం యమపూరికు నరకానికి వెళ్లినట్టుంటుంది. ముఖ్యంగా హద్నూర్ న్యాల్ కల్ మధ్యన చాలా లోతైన గుంతలు పడ్డాయి చీకటి పడినా,వర్షాలు పడి ఆగుంతలలో నీళ్లు నిలబడిన వాహనదారులకు కనబడవు ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు.ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఈ రహదారులపై ఎందుకు దృష్టి పెట్టడం లేదో అర్థం కావడం లేదు.గతంలో చూస్తే సంబంధిత శాఖ అధికారులు కనీసం గుంతలు పూడ్చే వారు కానీ ప్రస్తుతం ఈ రోడ్డు దానికి కూడా నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి ఈ రోడ్లపై ప్రయాణించే వారిపై ఎంత ప్రేమ ఉన్నదో అర్థం అవుతున్నది.ఇది ప్రజలు గమనించాలి ఇలాంటి నిర్లక్ష్యపు ప్రభుత్వానికి సరైన సమయంలో బుద్ధిచెప్పాలి. అధికారులు ప్రజల అవస్థలు గమనించి తక్షణమే ఆ గుంతలను పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# రక్తదానం చేయండి.. ప్రాణ దాతలుగా నిలవండి

■ రక్త దానం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు సంగారెడ్డి జిల్లా ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, నాతో పాటుగా అధికారులు, సిబ్బంది, సంగారెడ్డి పట్టణ ప్రజలు వివిధ సంఘాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 114 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. కులమత భేదం లేని, గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టే రక్తానికి ఉన్న విలువ అపారమైనది. అందువల్ల ప్రతి ఒక్కరూ రక్తాన్ని దానం చేసి ప్రాణాలను కాపాడే రక్త ప్రధాతలుగా నిలవాలని ఎస్పీ సూచించారు. రక్తదాన శిబిరంలో పాలొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున ఎస్పీగారు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ తో పాటు, అదనపీ ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, మెడికల్ అధికారి వెంకటరామ్, పోలీస్ డాక్టర్ జ్యోతి, ఆర్.ఐ.లు, రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, పోలీస్ సిబ్బంది, బ్లడ్ బ్యాంకు కు చెందిన రాజు, విజయ్ మరియు పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.





# వైద్యంకు మూలం ఆయుర్వేదం



- నాయి బ్రాహ్మణ సేవా సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- సీనియర్ జడ్జ్ బి.సౌజన్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** ఆరోగ్య సమస్యల పరిష్కారానికి భారతీయ ఆయుర్వేదం సంపూర్ణ పరిష్కారాలు సూచిస్తుందని, వైద్యంకు మూలం ఆయుర్వేదమని సీనియర్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య సూచించారు. శనివారం ధన్వంతరి జయంతి ఉత్సవాల్లో భాగంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ, ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ ఆసుపత్రి సహకారంతో సంగారెడ్డి విద్యానగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద బ్రహ్మ ధన్వంతరి వారసత్వం కలిగిన నాయి బ్రాహ్మణుల సేవలు నేటి సమాజంలో ప్రశంసనీయమని కొనియాడారు. బ్రిటిష్ వారి పాలనలో భారతీయ ఆయుర్వేదం నిర్లక్ష్యం చేయబడిందన్నారు. నేటి స్వతంత్ర భారతంలో ఆయుర్వేదం యొక్క విశిష్టత పెరిగి విరివిగా ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. అనారోగ్య సమస్యలతో ఇతర దేశాల నుండి మన దేశంలోని ఆయుర్వేద ప్రకృతి వైద్యశాలలకు వస్తున్న ప్రజలే ఇందుకు నిదర్శనమని సూచించారు. ఎంఎన్ఆర్ ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలను అభినందించారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి న్యాయసేవలను అందించడం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడం ద్వారా న్యాయ పరిరక్షణ పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఉచిత న్యాయ సహాయ సేవలు, మధ్యవర్తిత్వం, లోకాధాలత్‌ల ద్వారా వివాద పరిష్కారం, పింఛన్, సేవా ప్రయోజనాలు, మహిళా, వృద్ధుల హక్కులు, ఆస్తి వివాదాలు, వినియోగదారుల రక్షణ చట్టాలు వంటి అంశాలపై వివరించారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో వ్యాధుల సంబంధించిన అన్ని పరీక్షలతో పాటు మహిళలకు సంబంధించిన పరీక్షలు, షుగర్, బిపి, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు, ఎంఎన్ఆర్ ఆస్పత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

■ ఉత్తమ వ్యాసాలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక
■ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి 31 ఏక్తా దివాస్ వరకు నిర్వహిస్తున్న పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు స్థానిక మాస్టర్ డిగ్రీ కళాశాల యందు జిల్లా పోలీసు అధికారులకు, క్రింది స్థాయి పోలీసు వ్యవస్థను బలోపతం చేయడానికి తీసుకోవలసిన చర్యలు, సిబ్బందికి పని ప్రదేశంలో లింగ వివక్షత అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలకు అధికారులు 13, సిబ్బంది-48 మొత్తం 61 మంది హాజరైనట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వ్యాసరచన పోటీలలో అధికారులకు క్రింది స్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలు, సిబ్బందికీ పని ప్రదేశంలో లింగ వివక్షత అంశాలపై పోటీలు నిర్వహించగా, మొత్తం 61 మంది పాల్గొన్నారు. ఉత్తమంగా నిలిచిన మూడు వ్యాసాలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్ నుండి ఎలా దూరంగా ఉండాలి. అనే అంశాల పై రాసిన వ్యాసాలలో ఉత్తమంగా నిలిచిన వ్యాసాలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.






# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను పూర్తి చేయాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, అసిస్టెంట్ రిజిస్ట్రేషన్ అధికారులు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో పోల్చి 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేయబడిందని, ఈ ప్రక్రియలో ఓటర్లను నాలుగు కేటగిరీలుగా విభజించామని తెలిపారు. కేటగిరీ ఏ: 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 జాబితాల్లో రెండింటిలోనూ ఉన్న ఓటర్లు, కేటగిరీ బి: 1987 కంటే ముందు జన్మించి 2002 జాబితాలో లేకుండా 2025 జాబితాలో ఉన్న ఓటర్లు, కేటగిరీ సి: 1987 నుండి 2002 మధ్య జన్మించి 2025 జాబితాలో ఉన్న ఓటర్లు, కేటగిరీ డి: 2002 నుండి 2007 మధ్య జన్మించిన ఓటర్లు, ఈ నాలుగు కేటగిరీల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. మొదట కేటగిరీ ఏ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా ధృవీకరించాలని, ఆ సమాచారం ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో ఆటోమేటిక్‌గా నమోదు అవుతుందని చెప్పారు. అనంతరం కేటగిరీ సి, డిలలో ఉన్న ఓటర్లను కేటగిరీ ఏ ఓటర్లకు మ్యాపింగ్ చేయడం జరిగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను ఏఈఆర్ఓల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందుగా కేటగిరీ ఏ ఓటర్ల ధృవీకరణ పూర్తయ్యాక కేటగిరీ సి, డిలను కేటగిరీ ఏ కు లింక్ చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ మాధురి, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# 8వ వార్డులో విద్యుత్ అధికారుల ప్రజాబాట



**సదాశివపేట. అక్టోబర్ 25. (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని 8వ వార్డులోని హనుమాన్ నగర్, శక్తి నగర్ లో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ప్రక్కల పేరుకు పోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఏ ఈ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వారానికి మూడు రోజులు ప్రతివీధిని విద్యుత్ అధికారులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రతి మంగళ గురు శనివారాలలో ప్రజా బాట కార్యక్రమం ఉంటుందన్నారు. సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను మొదటగా పర్యటించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యను తొలగించి ప్రజలకు ఇబ్బంది కాకుండా చేస్తామన్నారు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, హరీష్, దావూద్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

# విధు శేఖర భారతి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు అక్టోబర్ 25, (సిరి న్యూస్) :** విజయ యాత్రలో భాగంగా హైదరాబాద్ నల్ల కుంట శంకర మఠంలో గల శ్రీ శృంగేరి శంకర మఠానికి విచ్చే సిన జగద్గురు దక్షిణా మ్నాయ శృంగేరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతీ స్వామి వారిని శనివారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహి పాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఫల సమర్పణ చేసి పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో పటాన్ చెరులో నిర్వహించబోయే శ్రీ శివపార్వతుల కళ్యాణం, విశేష గురువందన సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని స్వామివారికి విన్నవించారు. ఇందుకు సమ్మతించిన జగద్గురు పీఠాధిపతులు తప్పకుండా విచ్చేస్తామని తెలియజేశారు. శ్రీ వామనభట్ల ప్రకాశ శర్మ, శృంగేరి పండితులు వ్యాసోజ్జల గోపీకృష్ణ శర్మ, సభాపతి చంద్రప్రకాశ శర్మ పాల్గొన్నారు.

# సమన్వయం, ఏకాగ్రతతోనే సృజనాత్మకత

- గీతం విద్యార్థులకు నృత్య వ్యక్తీకరణ, కదలికలపై ట్రిబుల్ ఐటీ ఆచార్యుడి శిక్షణ



**పటాన్ చెరు అక్టోబర్ 25, (సిరి న్యూస్) :** నృత్య సాధనలో సమన్వయం, ఏకాగ్రత, సృజనాత్మక ఆలోచనను మెరుగు పరచడంతో పాటు వారి కదలిక పై విశ్లేషణాత్మక అవగాహనను పెంపొందిస్తాయని ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ జయచంద్రన్ సురేంద్రన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు (ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్) విభాగం ఆధ్వర్యంలో శనివారం 'కదలికల ఉద్యమం' పేరిట రెండు రోజుల కార్యశాలను నిర్వహించారు. కాళ్ల స్థానాలు, పాదాల ద్వారా కదలిక యొక్క విభిన్న రీతుల పై ఈ కార్య శాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నృత్యాన్ని ఆకర్షణీయంగా, మేధోపరం గా ఉత్తేజపరిచే లా ప్రదర్శించారు. నృత్య అక్షరాస్యత పై డాక్టర్ జయచంద్రన్ కొనసాగిస్తున్న పరిశోధనలో భాగంగా, ఏదైనా ఒక రూపం లేదా శైలి యొక్క సరిహద్దులను అధిగమించే నృత్యం యొక్క సమగ్రమైన బోధనను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యశాల కొనసాగింది. ఆచరణాత్మక అన్వేషణ ద్వారా నృత్య కదలికలకు ఆధారమైన సంక్లిష్ట నమూనాలను గుర్తించి అర్థం చేసుకోమని విద్యార్థులను ప్రోత్సహించారు. నృత్య సౌందర్యం, సంక్లిష్టత తరచుగా సరళమైన తార్కిక, గణిత నిర్మాణాల నుంచి ఉత్పన్నమవుతాయని, ఈ అంతర్లీన నమూనాలను అర్థం చేసుకోవడం ద్వారా, నృత్యకారులు వివిధ శైలులలో వారి సొంత కదలికలను సృజనాత్మకంగా నిర్మించుకోవచ్చని డాక్టర్ జయచంద్రన్ ఉద్బోధించారు. శారీరక కదలికలు, తలపుల (అభిజ్ఞా) సవాలును కలిపి ఆలోచనాత్మకంగా రూపొందించిన మేధస్సు కసరత్తు లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యశాల ను లలిత, ప్రదర్శన కళల విభాగం, నృత్య విభాగం అధ్యాపకులు డాక్టర్ లలితా సింధూరి, పీ.బీ. వైష్ణవి సమన్వయం చేశారు. మొత్తంమీద, ఈ కార్యశాల లో పాల్గొన్న వారికి నృత్య సృష్టి, వివరణ పై లోతైన అవగాహనను కల్పించారు. విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, లోతుగా గమనించడానికి, తర్కం, లయ, ఊహల సామరస్యం ద్వారా విద్యార్థులు తమదైన ప్రత్యేక నృత్య వ్యక్తీకరణల ను అభినయించే లా ప్రేరేపించింది.



# వ్యవసాయ మార్కెట్ సర్వసభ్య సమావేశం



**సదాశివపేట. అక్టోబర్ 25. (సిరి న్యూస్):** శనివారము నాడు సదాశివపేట వ్యవసాయ మార్కెట్ సర్వసభ సమావేశం వైస్ చైర్మన్ కంది కృష్ణ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసంలోని ఆదాయ వ్యయంల మార్కెట్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ తరుపున ఎలాంటి కార్యక్రమాలు అయినా నిర్వహించడానికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని ఉచిత పశు వైద్యశిబిరంల గురించి, సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శివకుమార్, మధుకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, చవాన్, సోమ్లా, కొత్త లక్ష్మణ్ కుమార్, కొమ్ము రమేష్, యూసుఫ్, కళావతి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పాల్గొన్నారు.






## జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో..

# ఓ పెన్ హౌస్

### విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** పోలీస్ ఫ్లాగ్ డే, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరిస్తూ శనివారం సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు మహిళల భద్రతకై షిటీమ్స్ పాత్ర, వివిధ రకాల సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు, శాంతి భద్రతల రక్షణలో పోలీస్ శాఖ పనితీరు పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండటానికి తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా సైబర్ సెక్యూరిటీ సిబ్బంది షార్ట్ ఫైల్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని, మహిళల పై జరుగుతున్న వేదింపుల నుండి బయట పడటానికి జిల్లా షీటీం కు సమాచారం అందించాలని, మహిళలు షీసేఫ్ అప్లికేషన్ వినియోగించాలని అత్యవసర సమయంలో డైల్ 100 చేయాలని షీటీం, భరోసా సిబ్బంది మహిళల భద్రత గురించి వివీఆరించడం జరిగింది. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థిని, విద్యార్థులను చైతన్య పరచడం జరిగిందని, మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉంటూ.. మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖతో కలిసి నడుస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించిన విషయాలు ఫ్రెండ్లీ పొలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు మరింత దగ్గర అవుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే,నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్ లు, భరోసా సెంటర్ పని తీరును వివరించడం జరిగింది. డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్స్ మరియు బాంబ్ డిస్పోసల్ టీం పని తీరును వివరించడం జరిగింది. సైబర్ నేరాలగురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచేయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని వివరించడం జరిగింది. పై విషయాలకు సంబంధించి బాంబ్ స్క్వాడ్ టీం, ట్రాఫిక్ సిబ్బంది, సైబర్ సెల్, భరోసా సిబ్బంది మరియు తదితరులు విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది.




## గంజాయి తరలించే వ్యక్తి అరెస్ట్




**పటాన్ చెరు అక్టోబర్ 25, (సిరి న్యూస్) :** అక్రమం గా గంజాయి ను తరలిస్తున్న ఒకరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి తెలిపారు. శనివారం నాడు ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటన లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. నిన్న శుక్రవారం 34 ఏళ్ళ వయసున్న ఒక వ్యక్తి 10 కిలోల ఎండు గంజాయి నీ తన సంచి లో రహస్యంగా బట్టల మధ్య దాచుకొని ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ లో ముత్తంగి వద్ద కూర్చొని ఉండగా విశ్వాసనీయ సమాచా రం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇతనిది మహా రాష్ట లోని ఉస్మానాబాద్ జిల్లా కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నుండి 10 కిలోల ఎండు గంజాయిని తన సంచీలో సీక్రెట్ గా బట్టల మధ్యలో పెట్టుకొని తెచ్చి ముత్తంగి గ్రామ శివారులోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నెంబర్ 3 దగ్గరలో గల సర్వీస్ రోడ్ ప్రక్కన కూర్చుని తేది: 24 నాడు సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల మధ్యలో

వస్తున్నాడనే నమ్మదగిన సమాచారము మేరకు ఎస్ ఐ ఎన్. రాజు తన సిబ్బంది తో ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ వద్ద మాటువేసి, ఆ వ్యక్తిని పట్టుకొని విచారించగా తన పేరు సంతోష్ మధుకర్ చవాన్, ఉస్మానాబాద్ జిల్లా, మహారాష్ట్ర అని తెలిపినాడు అని చెప్పారు. ఒరిస్సా రాష్ట్రం లోని సురేష్ బేహార (నివాసం ఖుర్దా గ్రామం) అనే వ్యక్తి ఎండు గంజాయిని తక్కువ ధరకు 4, 5 సార్లు తీసుకొని ఎక్కువ ధరకు అమ్ముకొని డబ్బులు సంపాదించ వచ్చనే ఉద్దేశముతో తను సంచిలో బట్టల మధ్యలో సీక్రెట్ పెట్టుకొని తీసుకుని వచ్చాడన్నారు. ఆ వ్యక్తి వద్ద 10 కిలోల ఎండు గంజాయిని, ఒక సెల్ ఫోన్ ను స్వాదీన పర్చు కొని రాజు ఫిర్యాదు మేరకు ఎస్ ఐ ఎం డీ ఆసిఫ్ అలీ కేసు నమోదు చేసి, పరిశోదన లో బాగంగా అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు తెలిపారు.

## ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఆపాలి

**మున్సిపల్ కమిషనర్ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన మాజీ సర్పంచ్ మురళి**





**గుమ్మడిదల రూరల్, అక్టోబర్ 25( సిరి న్యూస్) :** 261 సర్వే నంబర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నా పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని అన్నారం మాజీ సర్పంచ్ మురళి వినతి పత్రాన్ని అందజేశారు శనివారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామ సమీపంలోని 261 సర్వే నంబర్ లో అనార్ పరిశ్రమ అనుమతి లేకుండా ప్రహరీ గోడా నిర్మాణం చేపడుతున్నరని మున్సిపల్ కమిషనర్ దశరథకు తహసిల్దార్ పరమేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. 261 సర్వే నంబర్ లో 150 ఎకరాల స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణం ఏర్పడుతున్నట్లు ఆ స్థలంలో ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఉన్నాయని కేసీఆర్ కాలనీ లో 100 కుటుంబాలు ఉంటున్నాయని మరియు స్మశాన వాటిక కూడా ఉందని వారికి పోవడానికి వీలు లేకుండా గోడ నిర్మాణం చేపట్టుకున్నట్టు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్న ప్రవారి గోడ పనుల నిర్మాణంను తక్షణమే నిలిపివేయాలని ఆయన కోరారు.



- ఇటీవల మృతి చెందిన పలు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం
- నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి తోడుంటా
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



# మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం

**మెదక్ అక్టోబర్25(సిరిన్యూస్):** నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటానని ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తోడుంటానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ పేర్కొన్నారు.ఇటీవల మెదక్ మండలం పేరూరు గ్రామానికి చెందిన చింతకింది శ్రీకృష్ణ మంజీరా నదిలో కాలుజారి పడగా అతనికి కాపాడనికి మంజీరా నదిలోకి దిగిన చింతకింది. బీరయ్య ఇద్దరు నీటిలో మునిగి ప్రమాదవశాస్తు ఇద్దరు మృతి చెందారు.ఈవిషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శనివారం పేరూరు గ్రామానికి చేరుకొని ఇరు కుటుంబాలను పరామర్శించారు.అనంతరం మృతి చెందిన శ్రీకృష్ణ,బీరయ్య కుటుంబాలకు 25,000 వేల చొప్పున రూ. 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అంత్రక్రియలకు హాజరై స్నానానికి వెళ్లి ప్రమాదవశాస్తు మంజీరా నదిలో నీటమునిగి ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు.అదేవిదంగా కొంటూరు గ్రామానికి చెందిన బెండ నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు,వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

అనంతరం శివాయపల్లి గ్రామానికి చెందిన తల్లి కూతుర్లు మంగ.సంధ్యారాణి,మంగ చందన కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంలో సజీవ దహనం అయ్యారు.వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బస్సు ప్రమాదంలో తల్లి కూతుర్లు సజీవ దహనం కావడం చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కెళ్ళ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, బెండ రమేష్, అనిల్ కుమార్, మాజీ ఎంపిటిసి ప్రభాకర్,మాజీ సర్పంచ్ యాద గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖర్ రెడ్డి



**మెదక్ అక్టోబర్ 25(సిరిన్యూస్) :** మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐగా రాజశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. డీసీఆర్బి ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన మధుసూ దన్ గౌడ్ కామారెడ్డి జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో టాస్క్ ఫోర్స్ సీఐగా విధులు నిర్వహించిన కృష్ణమూర్తిని డిసిఆర్బికి బదిలీ చేశారు.ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ గార్లకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# పల్లెబాట పట్టిన విద్యుత్ అధికారులు




**చేగుంట అక్టోబర్ 25,సిరి న్యూస్) :** వివిధ గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులు "పల్లెబాట" కార్యక్రమాన్ని చేగుంట ఏ ఈ సంపత్ కుమార్ చందాయిపెట్ గ్రామం లో చేపట్టారు. కార్యక్రమం లో భాగంగా, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద సమస్యలు, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే చెట్లను,తొలగించడం వంటి పనులను చేపడతారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో ఎస్ఈ సంపత్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడతూ పల్లెబాట కార్యక్రమం గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం,చేపట్టే పనులు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఉన్న సమస్యలను సరిచేయడం.విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే చెట్లను తొలగించడం. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం. విద్యుత్ వ్యవస్థను మెరుగుపరచడం దీని ఒక్క లక్షమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులు,లైన్ మెన్ అంజగౌడ్, ఆపరేటర్ లాలు, గ్రామస్తులు ఎర్రగోళ్ళ సతయ్యా, ఎర్రగోళ్ళ యాదయ్య, అవుబోతు రమేష్, అవుబోతు పోచయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# మనోహరాబాద్‌లో గ్రామసభ బహిష్కరణ



**మనోహరాబాద్, అక్టోబర్ 25. సిరి న్యూస్ :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో శనివారం కార్యదర్శి రూప ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభను నాయకులు, గ్రామ పెద్దలు అడ్డుకొని బహిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్లు జావిద్ పాషా, వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు పొట్టేళ్ల వెంకటేష్ గౌడ్ తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ కార్యదర్శి రూప ఎవరికి చెప్పకుండానే నాలుగు గోడల మధ్య కొంతమందితోనే గ్రామ సభ నిర్వహించడానికి సిద్ధం కాగా తాము అడ్డుకున్నామన్నారు. అధికారుల మెప్పు కోసం తూతూ మంత్రంగా గ్రామసభ నిర్వహించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసిందని వారు ఆరోపించారు. గ్రామంలో తాగునీరు సరఫరా చేసే మోటారు చెడిపోయి నెలలు గడుస్తున్నా మరమ్మత్తులు చేయడం లేదని తెలిపారు. మురికి కాలువలు పేరుకుపోయి, ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు ఉండడంతో దుర్వాసనతో పాటు దోమల స్వైర విహారంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీధిలైట్లు వేయకపోవడంతో గ్రామం అంధకారంలో ఉందన్నారు. గ్రామపంచాయతీ నిధుల నుండి ఏ ఒక్క పనులు కూడా చేయడం లేదని ఆరోపించారు. గత రెండేళ్ల నుండి గ్రామపంచాయతీ నిధులు ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారు దానిపై లెక్కలు తీయాలని కార్యదర్శిని కోరగా ఎంపీడీవో లేనందున మరో మారు ఎంపీడీవో వచ్చిన తర్వాత గ్రామ సభ పెట్టి లెక్కలు చెప్తామని ఆదర్శ రూపా సమాధానం చెప్పారు. ఇదిలా ఉండగా ఇండ్ల నిర్మాణం కోసం అనుమతుల పేరుతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఉన్నత స్థాయి పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులపై చర్యలు తీసుకోవాలని వారి కోరారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం
# సద్వినియోగం చేసుకోవాలి



**పెద్ద శంకరంపేట అక్టోబర్ 25 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్... ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన రేషన్ కార్డు దారులకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్. పేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ శనివారం పేర్కొన్నారు.. ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం రేషన్ కార్డు.. రేషన్ కార్డులు ఉన్న కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు.. మూడు ఫోటోలు.. బ్యాంక్ అకౌంట్.. కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ పేపర్లను అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీ డీలర్ల వద్ద అందజేయాలన్నారు.. ఈ అవకాశాన్ని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సద్యోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..




# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృథా కావు


మెదక్, అక్టోబర్ 25 (సిరిన్యూస్)

- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

:పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృథా కావని, పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో, జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, మరియు యువత స్ఫూర్తిదాయకంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం సంతోషాకరం అన్నారు. రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించి, పండ్లు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ,రక్తదానం ద్వారా మనం ప్రాణాలను కాపాడగలం. రక్తదా నంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## 56 సార్లు రక్తదానం చేసిన ప్రాణదాత ఏలేటి





మెదక్ అక్టోబర్ 25 (సిరిన్యూస్) : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఒక్కసారి రక్తదానం చేస్తే,నలుగురు ప్రాణాలను ఆపద సమయంలో కాపాడవచ్చని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు అన్నారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం" వారోత్సవాల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెదక్ శాఖ,లయన్స్ క్లబ్ సౌజన్యంతో ప్రతి సంవత్సరం నిర్వహించే "రక్తదాన శిబిరాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ తో కలిసి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే మనిషికి పునర్జన్మనీయడమేనని అలాంటిది రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, లయన్ డా" ఏలేటి రాజశేఖర్ రెడ్డి ఇప్పటివరకు 56 సార్లు రక్తదానం చేసి ఎందరో అభాగ్యులకు ప్రాణం పోయడం దేవుడితో సమానం అన్నారు. ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక్కసారైనా రక్తదానం చేయాలని సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,మెదక్ ఆధ్వర్యంలో రక్తదానంపై రూపొందించిన గోడపత్రికను అడిషనల్ ఎస్పీ మహేందర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దేమే యాదగిరి,డి జి శర్మ, లైన్స్ క్లబ్ సభ్యులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



- రైతులు పండించిన ప్రతి గింజను కనుగోలు చేస్తాం
- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి
- పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి

శివంపేట్ అక్టోబర్ 25 (సిరి న్యూస్): శివంపేట్ మండలంలోని కొంతన్ పల్లి, ఉసిరిక పల్లి, రత్నాపూర్, సీతారాం తండా, అల్లిపూర్ మరియు పిల్లుట్ల, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన ప్రతి గింజను కనుగొని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ పిఎసిఎస్ సీఈవో మధు యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శివంపేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్నేహ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి, పెంట గౌడ్, ఏఈఓ వందన, భిక్షపతి నాయకులు, పెద్ద ఎత్తున రైతులు వివిధ గ్రామల ప్రజలు సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## బీవీఆర్ఐటీ కళాశాలను సందర్శించన డాక్టర్ జి.మాధవి లత



నర్సాపూర్, అక్టోబర్ 25 (సిరి న్యూస్) : దేశంలో ప్రఖ్యాతి గాంచిన, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు సివిల్ ఇంజనీర్ ప్రొఫెసర్, జమ్మూ & కాశ్మీర్‌లో చీనాబ్ వంతెన రూపకర్త అయిన డాక్టర్ జి. మాధవి లత శనివారం బివిఆర్ఐటి కళాశాలను సందర్శించారు కళాశాలలో వివిధ ప్రయోగశాలలు, సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ కె.వి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి విద్యా, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి అంశాలపై చర్చించారు. తదనంతరం సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులతో కలిసి ఆధునిక నిర్మాణ సాంకేతికతల పై విశ్లేషణాత్మక వంటి అంశాలు చర్చించారు డాక్టర్ మాధవి లత ప్రఖ్యాత "M.R. మాధవ్ లెక్చర్" లో భాగంగా "చీనాబ్ వంతెన- దాని ఆవశ్యకత వివరించారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఐఐటి హైదరాబాద్, బిట్స్ హైదరాబాద్ మహీంద్రా యూనివర్సిటీ, ఐఐటి తిరుపతి వంటి ప్రముఖ విద్యా సంస్థల అధ్యాపకులు, జాకబ్స్, గ్రీన్ కో (Greenko) వంటి పరిశ్రమలు సివిల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. కృష్ణరావు, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్ కుమార్, మేనేజర్ శ్రీ బాపిరాజు, AO సురేష్, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన క్రీడల అధికారికి సన్మానం

శివంపేట్ అక్టోబర్ 25 ( సిరి న్యూస్) : మెదక్ జిల్లా యువజన క్రీడల అధికారిగా నియమితులైన గంగాల రమేష్ ను శివంపేట మండల విద్యాధికారి బుచ్చా నాయక్ నేడు నేడు ఘనంగా సన్మానించారు శివంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంగాల రమేష్ ను శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ శివంపేట గ్రామానికి చెందిన గంగాల రమేష్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఈ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి విశేషమైన కృషి చేయడం జరిగిందని తెలిపారు ఈ ప్రాంతం నుండి క్రీడలలో జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేసిన ఘనత వారి కుందని తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు కొని యాడారు కార్యక్రమంలో శివంపేట,పిల్లుట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, శ్రీనివా స్ రెడ్డి ఎస్ జి టి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, పిఆర్టియు మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సాగౌడ్, యాదవ రెడ్డి, మండల కార్యదర్శి బాబా, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, సురేష్, చ ంద్రమోహా న్, మహేశ్వర రావు పాల్గొన్నారు.






# సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం

- ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి
- సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం
- దేశం ముందు..తర్వాతే ఏదైనా
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ (ప్రతినిధి:సిరి న్యూస్) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువ భారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ ఎంపి రఘునందన్ రావ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్- మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్సు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మెదక్ ఇంచార్జీ నందా రెడ్డి, వెలముల సిద్దిరాములు, రాగి రాములు శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, శ్రీపాల్, మల్లేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాలలో చందన అలంకరణ అన్నదానం

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి
- దేశాయి పేట మెట్టు రాములు శర్మ



**కౌడిపల్లి అక్టోబర్ 25 ( సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి గచ్చిబౌలి వెంకటరెడ్డి హైదరాబాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు..



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**శివంపేట్ అక్టోబర్ 25 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ డైరెక్టర్ కొత్తపేట యాద గౌడ్, మండల నాయకులు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ మాజీ ఎంపిటిసి గోవింద్ నాయక్ శివంపేట తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, తాజా మాజీ వార్డు సభ్యుడు వంజరి కొండల్, శివంపేట గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,బిఆర్ఎస్ నాయకులు కల్లూరి వెంకటేష్,వెంకటేష్ గౌడ్, కొంతనపల్లి సత్యనారాయణ గౌడ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్




**మనోహరాబాద్, అక్టోబర్ 25. సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవాల సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులకు అవగాహన కల్పించామని ఎస్సై తెలిపారు. విద్యార్థులకు పోలీసు శాఖ నిర్మాణం, విధులు, బాధ్యతలు, నేర నియంత్రణలో పోలీసుల పాత్ర, మరియు ప్రజా భద్రతలో పోలీసుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాలను సందర్శించి, పోలీసులు ఉపయోగించే సాంకేతిక పరికరాలు, రికార్డు నిర్వహణ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోలీసు సేవల పట్ల అవగాహన మరియు గౌరవ భావం పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## కార్తీకమాసం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు



**శివంపేట అక్టోబర్ 25 ( సిరి న్యూస్) :** శివంపేట్ మండలం చిన్నగొట్టిముక్ల పరిధిలోని కార్తీక శనివారము పురస్కరించుకొని దేవస్థానమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, చందనములు పెట్టించి సత్యనారాయణ స్వామి వ్రతములు చేసుకున్నారు ఈ సందర్భంగా కార్తీకమాసము గురించి ప్రభాకర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు నాగిరెడ్డిగూడెం వాస్తవ్యులు అన్నప్రసాదమునకు 10క్వింటాళ్ల బియ్యము, 50kg పప్పులు కిరాణా సామాగ్రి, కూరగాయలు సమర్పించినారు మరియు కార్తీక మాసములో నిత్యాన్నప్రసాదమునకు శ్రీ రాజు యాదవ్ రవీందర్ ఒగ్గు శంకర్ సహకరించి నిత్యాన్న ప్రసాదమును ఒకోక్కరు 15500/-రూ ల చొప్పున చెల్లించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.